STU

# STUAP
## రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్
## The State Teachers' Union, Andhra Pradesh

H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959

# CLARIFICATION & INFORMATION ON PRC–PAY FIXATIONS

**By: D.Deva Ratnam - 9949407437 & Sk.Mohammad Rafi – 9290794844**

గౌరవనీయులైన **STU** కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు & ఉపాధ్యాయులకు హృదయ పూర్వక నమస్కారాలు.....

మనము పనిచేయుచున్న ఉద్యోగమును బట్టి కాలానుగుణంగా వచ్చే **PRC**ల నందలి వేతనముల ప్రకారంగా ప్రభుత్వం జీత,భత్యములు చెల్లించబడును.సర్వీసులో వచ్చు ప్రభుత్వ పరమైన నిర్ణయముల ప్రకారంగా వేతనములు మార్పు చెందును. ఈ పరిస్థితులలో గతంలో జరిగిన **PRC** ఫిక్సేషన్స్ మరలా **Re-Fixation** చేయబడును. ఈ సంధర్భంలో గతములో ఇవ్వబడిన **PRC** ఆప్షన్ తేదీలను లాభదాయకంగా వుంటే మార్చుకొని మాత్రేమే జాగ్రత్తగా **Re-Fixation** చేసుకొనవలెనని గమనించాలి.

ఉదాహారణకు (1) 1983 - 96 మధ్యకాలంలో రూ.398/- వేతనంగా పనిచేసినకాలానికి Notional Increments

(2) Un-Trained Teachers గా (SC/ST) పనిచేసినకాలానికి Notional Increments

(3) డి.యస్సీ-2008 హమీపత్రాల ద్వారా నియమింపబడిన వారికి, డి.యస్సీ-08 అభ్యర్థుల యొక్క సర్వీసును పరిగణనలోనికి తీసుకొని చేయవలసిన **Re-Fixation** మరియు Stepup, Preponement వలన వచ్చు ఆయా పి.ఆర్.సి.ల నందు వేతనములను రివైజ్డ్ చేసి ప్రభుత్వ నిబంధనలు ప్రకారంగా సదరు తేడా మొత్తమును చెల్లించవలసియున్నది. ఇటువంటి విషయంలో కనీసం మనకు **PRC Fixation** పై అవగాహన ఉండాలి.

ఈ కనీస అవగాహన వలన మనకు, మనతోటి వారికి & ఇతరులకు అవగాహన పరచుటకు ఒక మార్గదర్శంగా ఉంటూ జ్ఞానం అనేది కేంద్రీకృతంగా లేకుండా వికేంద్రీకృతంగా ఉండాలనేది మా కోరిక. ఎంతో ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షలతో ఉద్యోగం పొంది, ఇప్పుడున్న కంప్యూటర్ యుగంలో కూడా ఏ ఒక్కరి యొక్క అధిపత్యం మీద ఆధారపడ కూడదనేది మా కోరిక. ఎంత గొప్ప లక్ష్యాన్ని ఐనను సుస్పష్టమైన జ్ఞానంతో కూడిన మన కృషి వలన సాధించ వచ్చునని చరిత్ర చెబుతుంది. ముందుగా మనకోసం - మన తోటి వారి కోసం - తదుపరి అవకాశం వుంటేనే ఇతరులకు కూడా సేవ చేయాలని వుంటే తప్పనిసరిగా క్రియాత్మకంగా సర్వీసు పరమైన కనీస జ్ఞానాన్ని కూడా పొంది ఉండాలనేది లక్ష్యంగా ఈ క్రింది విషయాలను బాధ్యతగా సంఘపరంగా మీకు తెలియచేయాలనేది మా చిన్న ప్రయత్నం.

1) ప్రస్తుతం **PRC 2022** ప్రకారంగా వివిధ కేటగిరీల నందు పనిచేయు పోస్టుల ప్రకారంగా వేతనాలు పొందుచున్నాం.

2) ప్రతి 5 సం॥లకు **పే రివిజన్ కమీషన్** యొక్క సిఫార్సుల మేరకు రివైజ్డ్ వేతనము పొందుచున్నాము.

3) ఇప్పటి వరకు (1) PRC 1958 & 1961 (ది.01-11-1958 నుండి) (2) PRC 1969 (ది.19-03-1969 నుండి) (3)PRC 1974 (ది.01-01-1974 నుండి), (4)PRC 1978 (ది.01-04-1978 నుండి), (5)PRC 1986 (ది.01-07-1986 నుండి) (6)PRC 1992 (ది.01-07-1992 నుండి), (7)PRC 1998 (ది.01-07-1978 నుండి),(8)PRC 2003 (ది.01-07-2003 నుండి) (9)PRC 2008 (ది.01-07-2008 నుండి),(10)PRC 2013 (ది.01-07-2013 నుండి)(11) PRC 2022 (ది.01-07-2018 నుండి) వేతన స్థిరీకరణలు జరిగి యున్నవి.

4) ప్రస్తుతం 11వ PRC 2018 ది. 01-07-2018 నుండి అమలు జరుగు చున్నది. పై విధంగా పి.ఆర్.సి.లు కాకుండా ప్రత్యేకంగా ఉపాధ్యాయుల కొరకు ది.01-12-1982 నుండి రీ-గ్రూప్డ్ స్కేల్సు అత్యంత లాభదాయకంగా జరిగి యున్నది.

5) PRC 1958 & 1961 నుండి PRC 1978 వరకు ఉపాధ్యాయులలో ఉండే 19రకాల కేడరులను క్రింద తెలుపబడిన ప్రకారంగా 3 కేటగిరీలుగా విలీనం చేసి ఈ **రీ - గ్రూప్డ్ స్కేల్సు ది.01-12-1982 నుండి** వర్గీకరించుట జరిగింది.

Category – III .... **SGT & Equal Cadres** ( 530-15-590-20-850)

Category – II .... **S.A & Equal Cadres** ( 700-30-1060-35-1200)

Category – I .... **H.M & Equal Cadres** ( 900-40-1300-50-1500)

ప్రస్తుతానికి మనము ది.01-12-1982 తదుపరి PRC లపై మీద అవగాహన ఉంటే సరిపోతుంది.

6) 1974 వేతన స్కేళ్ళలో అన్ని యాజమాన్యాల క్రింద పనిచేయు ఉపాధ్యాయులకు **అదనపు విద్యార్హతలకు** ప్రోత్సాహంగా అదనపు ఇంక్రిమెంట్లు సౌలభ్యాన్ని జి.ఓ.నెం.928 విద్య-3, తేది:13-08-1977 & జి.ఓ.నెం.1046 విద్య(ఇ), తేది:17-12-1979 ద్వారా కల్పించబడినవి. అదేవిధంగా జి.ఓ.నెం.943 మెడికల్, తేది:27-09-1976 & జి.ఓ.నెం.141 పం.రా, తేది:19-02-1977 ప్రకారంగా ది.20-08-1976 నుండి **కుటుంబ నియంత్రణ** ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు ఉపాధ్యాయులకు కల్పించబడెను. ఈ అదనపు విద్యార్హతలకు & కుటుంబ నియంత్రణకు ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు PRC 1992 వరకు మాత్రేమే లబ్ధి చేకూరింది.

7) దీనిలో భాగంగా **ది.01-12-1982 నుండి ది.30-06-1986** మధ్య కాలంలో మంజూరు చేయబడిన అదనపు విద్యార్హతలకు ప్రోత్సాహక ఇంక్రిమెంట్లకు పి.ఆర్.సి-1986 నందు ప్రత్యేకత ఉన్నది. మెమో నెం.24001-ఎ/80,పిసి-॥/93, తేది.28-07-1993&లెటరు నెం.41371-ఎ/282/ఎ2/పి.సి-2/94-2, తేది.23-01-1995 ఆఫ్ ఫైనాన్స్ డిపార్టుమెంట్ ప్రకారంగా అర్హత గల తేది నాడే అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి వెంటనే **BasicPay** నందు విలీనం చేయ బడును. ఈ విధంగా విలీనం చేయబడిన **బేసిక్ పే** మీదనే ది.01-07-1986న క్రింద తెలుపబడిన ప్రకారంగా వేతన స్థిరీకరణ చేయబడునని గమనించాలి. కాని కుటుంబ నియంత్రణ ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు మాత్రము **BasicPay** నందు విలీనం కావు. దీనిని **( BasicPay + కు.ని )** అదనంగా మాత్రమే చూపుతారు.

**అదనపు విద్యార్హత ఇంక్రిమెంట్లు**

10/1983......రూ.530+15(బి.ఎ)+15(బి.ఎడ్)
10/1983......రూ.560/-, 10/1984....రూ.575/-
10/1985......రూ.**590/-**, 10/1986....రూ.610/-
ది.01-7-1986 నాటి బేసిక్ పే రూ. 590/-మీదనే ఫిక్సేషన్ రూ.**1185/-**గా స్థిరీకరించబడును.తదుపరి ది.10/1986....బేసిక్ పే రూ.1220/-గా ఉండును.

**అదనపు కుటుంబ నియంత్రణ ఇంక్రిమెంట్లు**

10/1983...... రూ.530+15(కు॥ని॥ఇంక్రిమెంట్)
10/1984...... రూ.545+15
10/1985...... రూ.560+15
ది.01-7-1986 నాటి బేసిక్ పే రూ. 560+15మీదనే ఫిక్సేషన్ రూ.**1185/-** గా స్థిరీకరించబడును.తదుపరి ది.10/1986....బేసిక్ పే రూ.1220+15గా ఉండును.

8) ది.01-07-1986 నుండి ది.30-06-1998వరకు మంజూరు కాబడిన అదనపు ఇంక్రిమెంట్లు **బేసిక్ పే** లో విలీనం కాబడలేదు.

9) 1986 పి.ఆర్.సి వరకు మాత్రమే వివిధ కేటగిరీల నందలి పోస్టుల ప్రకారంగా విడి, విడిగా 27 గ్రేడుల స్కేలు ఆఫ్ పే కలవు. ఉదా: సె.గ్రే.టీచర్సు స్కేలు ( **1010-35-1360-40-1800** ), స్కూలు అసిస్టెంట్స్ స్కేలు ( **1280-50-1780-60-2440** ) పై విధంగా వివిధ పోస్టుల స్కేల్సు నందు ఇంక్రిమెంట్ల రేటు వేరు, వేరుగా ఉండునని గమనించాలి.

10) కాని PRC 1992 నుండి మాత్రం అన్ని రకాల డిపార్టుమెంట్సులోని వివిద కేటగిరీల పోస్టుల స్కేలు నందు ఒకే రకమైన ఇంక్రిమెంటు రేటు ఉండునట్లు MASTER SCALES ది. 01-7-1992 నుండి **32 గ్రేడ్స్‌తో** ప్రారంభమైనవని గమనించాలి.

11) కావున మనము సులభంగా అవగాహన చేసుకొనుటకు గాను 01-12-1982 రీ-గ్రూప్డ్ స్కేల్సు, PRC 1986, PRC 1992, PRC 1998, PRC 2003, PRC 2008, PRC 2013, PRC 2022 ల యొక్క ప్రభుత్వ ఉత్తర్వుల నెంబర్లు, వేతన స్థిరీకరణ ఫిక్సేషన్ వివరాలు, ఆప్షన్ తేది వివరాలు, మధ్యంతర భృతి వివరాలు & మానిటరి బెనిఫిట్ వివరాలతో వివరంగా ప్రత్యేకంగా PRC READY RECOKONER TABLES తయారు చేయడమైనది.

గమనిక:**పి.ఆర్.సి.టేబుల్స్ నందు ఏదైన పొరపాటు గమనించినచో సహృదయంతో సూచనలు ఇవ్వగలరు.**

Best Compliments from: **STUAP, Piduguralla Mandal Unit, Guntur Dt.**